జయహో భారత్..జై జవాన్

అమ్మవారిని దర్శించుకున్న ఆదర్శ్‌రెడ్డి

అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

రామచంద్రాపురం, మే 9: భారతీనగర్ డివిజన్‌లోని ఈఎస్ఐ ఫెన్సింగ్ ఏరియాలో అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రతిష్ఠాపనకు బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదర్శ్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని బస్తీవాసులు వైభవంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, కొండల్, జూకీర్, ప్రసాద్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆలయానికి బోనాలతో వస్తున్న మహిళలు

అమ్మవారికి బోనాల సమర్పణ

పుల్కల్, మే 9: తృతీయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం పుల్కల్‌లో పోచమ్మ తల్లికి మహిళలు బోనాల సమర్పించారు. అంబేద్కర్ చౌరాస్తా నుంచి భక్తుల ఆటపాటలతో పోతరాజుల విన్యాసాల నడుమ బోనాలతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని సమర్పించారు. కనుల పండువగా సాగే కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఆలయం వద్ద కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

దుర్గాభవానీ మాతకు..

కోహీర్, మే 9: చింతల్‌ఘాట్‌లో దుర్గాభవానీ మాతకు బోనాలు సమర్పించారు. అందంగా అలంకరించిన బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. డప్పుకళాకారులు, పోతరాజుల విన్యాసాల మధ్య బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మల్లన్నపాటిల్, మధుకర్‌రెడ్డి, వీరారెడ్డి, ఆంజనేయులు, సంగన్న, బస్వరాజ్, నర్సింహులు, తదితరులున్నారు.

క్లినిక్‌పై అధికారుల దాడులు

జిన్నారం, మే 9: వావిలాలలోని ప్రైవేట్ క్లినిక్‌పై పటాన్‌చెరు డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ రాము శుక్రవారం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు క్లినిక్‌లో డ్రగ్ లైసెన్స్ లేకుండా నిల్వ చేసిన యాంటీబయోటిక్స్, అనాల్జీసిక్స్, ఐవీ ఫ్లూయడ్స్ వంటి 25 రకాల మందులను డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి గడువు ముగిసిందని, స్వాధీనం చేసుకున్న డ్రగ్ విలువ మార్కెట్లో రూ.10వేల రూపాయలు ఉంటుందన్నారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందులు నిల్వ చేసి విక్రయిస్తున్న వ్యక్తులపై, మందులు సరఫరా చేసే హోల్‌సేల్ వ్యాపారులు, డీలర్లపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోల్ అధికారులు హెచ్చరిస్తూ, క్లినిక్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో జిన్నారం, బొల్లారం, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

జిన్నారం, మే 9: ఐడీఏ బొల్లారంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ మాధవరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మూడు పరిధిలోని ఐడీఏ విలేజ్, ఓల్డ్ విలేజ్, జ్యోతి నగర్, బ్యాంక్ ఏరియా, అదా సాద్, బీసీ కాలనీ ప్రాంతాల్లో పాత విద్యుత్ పోల్స్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి గృహ వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ఆయన కోరారు.

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కొనుగోలు కేంద్రం ప్రారంభం

నారాయణఖేడ్, మే 9: నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటలో శుక్రవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణ మాట్లాడుతూ క్వింటాలుకు రూ.3,371 మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేస్తున్నామన్నారు. మహిళా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

హత్నూర: అమరవీరుడి ఆత్మకు శాంతి చేకూరాలని దౌల్తాబాద్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన

జహీరాబాద్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు

గుమ్మడిదల, మే 9: జయహో భారత్.. జై జవాన్ అంటూ వీర భద్రస్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలు, ప్రజలు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం బొంతపల్లి భద్రకాళీ సమేత వీర భద్రస్వామి ఆలయంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రబాబు, సోమయ్య,ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్‌రెడ్డి, ధర్మకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారతసైన్యం వీరోచితంగా పోరాడి ఉగ్రవాద సంస్థలపై దాడి చేసి విజయం సాధించడం గర్వించదగినదని కొనియాడారు. దాయాదిదేశమైన పాక్ దుశ్చర్యలను మట్టు బెట్టి సైన్యం విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. సైన్యానికి అండగా ఉంటామని జయజయద్వానాలు చేశారు. దేశం, సైన్యం క్షేమంగా ఉండాలని దేవుడిని ప్రార్థించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్, ధర్మకర్తలు భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, భక్తులు చక్రపాణి, సురభి వినోద్ గౌడ్, కావలి శంకర్ యాదవ్, లక్ష్మీనారాయణ, సురభి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

దేశహితం కోసం పూజలు

కోహీర్, మే 9: పాకిస్థాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో దేశానికి, సైనికులకు ఎలాంటి నష్టం కలుగకూడదని బడంపేట రాచన్నస్వామి ఆలయ అర్చకులు ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలని, యుద్ధంలో పాకిస్థాన్‌ను మట్టికరిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో దయనంద్‌పాటిల్, శ్రీపాల్, రాచన్న, రమేశ్, సంజీవ్, జగదీశ్వర్‌స్వామి, చెన్నవీరయ్యస్వామి, బుచ్చయ్యస్వామి, బస్వరాజు, భుజంగం, శివకుమార్, విశ్వనాథం ఉన్నారు.

యుద్ధంలో భారత్ గెలవాలని...

పటాన్‌చెరు రూరల్, మే 9: యుద్ధంలో దేశం గెలవాలని కోరుతూ రుద్రారం గణేశ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గణేశ్ దేవస్థానంలో ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని పూజలు

ఝరాసంగం: ఆపరేషన్ సిందూర్‌లో పోరాడుతున్న భారత సైన్యానికి హాని జరగకుండా కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ఈవో శివరుద్రప్ప, చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, అర్చక బృందం, అధికారులు, హన్మంత్‌రావు పాటిల్ కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను దేవస్థానం ప్రాంగణంలో ప్రదర్శిస్తూ జెండాకు అపజయం అనేది రావొద్దని కోరుకున్నారు. భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

నారీమణుల ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

రామచంద్రాపురం,మే 9: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా నేవీ కమాండర్ వ్యోమికాసింగ్, ఆర్మీ కర్నల్ సోఫియా ఖురేషీ ఇద్దరు ఆడబిడ్డలు ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడులు చేయడంలో కీలక భూమిక పోషించి మహిళా లోకానికే కాదు దేశ ప్రజలకే ఆదర్శంగా నిలిచారని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. తెల్లాపూర్‌లోని గద్దర్ విగ్రహం ప్రాంగణంలో ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి అమృతాసత్తయ్య, కార్యదర్శి భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల ముగింపు వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డలకు చదువు అవసరం లేదనే రోజుల్లో సావిత్రిబాయి పూలే మొదటి పాఠశాలను ప్రారంభించి ఆడబిడ్డలకు చదువునేర్పి స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆడబిడ్డలందరికీ సోఫియా ఖురేషీ, వ్యోమికాసింగ్ ఆదర్శంగా నిలిచారని చెప్పారు. నారీశక్తి చాలా గొప్పదని, అడ్డబిడ్డలు ధైర్యంగా ముందుకు నడిచి అన్నిరంగాల్లో విజయం సాధించాలని సూచించారు. ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ పేద విద్యార్థులకు విద్యాదానం చేయడంతోపాటు క్రీడలను ప్రోత్సాయించడం సంతోషకరమన్నారు. అంతకుముందు రిటైర్డ్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత పసునూరి రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్క్ సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమర జవానుకు కొవ్వొత్తుల నివాళి

జహీరాబాద్, మే 9: జమ్ముకాశ్మీర్‌లో వీరమరణం పొందిన అగ్నివీర్ జవాను మురళీనాయక్‌కు నివాళులర్పిస్తూ జహీరాబాద్ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బంజారా నాయకులతోపాటు వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ అతిథి గృహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. వీరమరణం పొందిన జవాను మురళీనాయక్ త్యాగాన్ని గుర్తుచేస్తూ భారత్ మాతాకీ జై...జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్,

గుమ్మడిదల: బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో భారత సైన్యానికి విజయం ప్రాప్తించాలని పూజలు చేస్తున్న దేవాదాయ, ధర్మాదాయఅధికారులు, ధర్మకర్తలు, ప్రజలు

పటాన్‌చెరు రూరల్: భారత జెండాను రుద్రారం గణేశ్ దేవస్థానంలో ప్రదర్శిస్తున్న వేదపండితులు

కోహీర్: బడంపేట రాచన్నస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అర్చకులు

మంలో పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దేశం కోసం గిరిజన బిడ్డ వీర మరణం

సంగారెడ్డి, మే 9: దేశాన్ని శత్రుసేనల నుంచి కాపాడానికి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి వీరమరణం పొందిన మురళీనాయక్ ఆత్మకు శాంత చేకూరాలని గిరిజన సంక్షేమ సంఘం, విద్యార్థి సంఘాలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహం తెలంగాణ అమరవీరుల స్తూపం నుంచి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మురళీనాయక్ అమరై హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమం గిరిజన సంక్షేమ, గిరిజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అమరుడైన జవానుకు ఘన నివాళులర్పించారు.

మాట్లాడుతున్న జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కవితాదేవి

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

ఝరాసంగం, మే 9: ప్రస్తుత సమాజంలో ప్రతి మహిళా సాధారణ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవితాదేవి అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో చట్టాలపై మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యామమూర్తి, న్యాయవాదులు మాట్లాడుతూ...నిత్యజీవితంలో మహిళలు ఎన్నో కష్టాలకు గురవుతున్నారని, వాటిని అధిగమించడానికి చట్టాలు ఎంతగానో తోడ్పాడతాయన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గృహహింస నిరోధకత, మహిళా సాధికారత, బాల్య వివాహ నిరోధక చట్టం, ఉచిత న్యాయసేవా సహాయంపై మహిళాలకు వివరించారు. ఏదైనా సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్నా లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. అంతకుముందు జడ్జి కేతకీ సంగమేశ్వరాలయం గర్భాగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాణిక్ పటేల్(మానెన్న), రుద్రయ్య స్వామి, తిరుమలరావు, సుధాకర్, ధన్‌రాజ్, సాయితేజ, రమ్య, రాజ్‌కుమార్, శివరుద్రప్ప, చంద్రశేఖర్ పాటిల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వలంటీర్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉన్నారు.

లక్ష్మీ నగర్‌లో ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్, సీఐ

రోడ్డు ఆక్రమణపై అధికారులకు ఫిర్యాదు

జిన్నారం, మే 9: అనుమతులకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి ప్రహరీని నిర్మిస్తున్నారని లక్ష్మీనగర్ కాలనీవాసులు మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు లక్ష్మీనగర్ సర్వేనెంబర్ 139 ప్రభుత్వ భూమిలో 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి ముస్లింలకు సంబంధించిన శ్మశాన వాటిక ఏర్పాటుకు ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణ పనులను కమిషనర్ మధుసూదన్‌రెడ్డితో కలిసి సీఐ రవీందర్ రెడ్డి పరిశీలించారు. కాలనీ నుంచి పరిశ్రమలకు వెళ్లేందుకు ఉన్న రోడ్డును ఆక్రమించి నిర్మాణాన్ని చేపడుతున్నారని స్థానికులు అధికారులతో పేర్కొన్నారు. ప్రజల ఉపయోగార్థం ఉన్న రోడ్డు ఆక్రమణ జరిగితే బాటసారులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రహరీ నిర్మాణంలో భాగంగా మంజీరా పైప్‌లైన్‌ను ధ్వంసం చేశారని, విద్యుత్ లైన్లు కూడా ఈ మార్గంలో ఉన్నాయని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కమిషనర్ మధుసూదన్‌రెడ్డి ప్రహరీ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని నోటీసులు జారీ చేయగా, వారం రోజుల్లో సర్వే చేసి సమస్యను పరిష్కరిస్తామని, అప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్ట వద్దంటూ తహసీల్దార్ భిక్షపతి మైనార్టీ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, దీననాథ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరావు, పరం శీలాదేవి, మైనార్టీ మత పెద్దలు ఉన్నారు.

ఆలయాలను సందర్శించిన జీయర్‌స్వామి

గుమ్మడిదల, మే 9: దేశంలోనే ప్రసిద్ధి చెందిన కల్యాణ రామచంద్రస్వామి ఆలయాన్ని మున్సిపాలిటీలో పునరుద్ధరిస్తున్నారు. శుక్రవారం కల్యాణరామచంద్రస్వామి, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాలను జీయర్‌స్వామి సందర్శించారు. స్వామివారికి ఆలయకమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి, ధర్మకర్తలు, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు, గ్రామస్తులందరూ కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీయర్‌స్వామి కల్యాణ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. బాలాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వెయ్యి ఏండ్ల చరిత్ర గలిగిన కల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో ఎక్కడాలేని విధంగా శ్రీరాముడు తమ సోదరసమేతంగా ఉండడం విశిష్టతను తెలియజేశారు. ఈ ఆలయంలో సీతారామచంద్రస్వామితో పాటు లక్ష్మణుడు ఊర్మిళ, భరతుడు మాండవిక, శత్రుఘ్నుడు శృతకీర్తిలతో పూజలందుకోవడం ప్రత్యేకత అని తెలియజేశారు. ఇలాంటి ఆలయం గుమ్మడిదలలో ఉండడం విశేషమైనదని తెలిపారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తున్న గ్రామస్తులను జీయర్‌స్వామిఅభినందించారు. ఆలయ ధర్మకర్తలు నర్సింహాచార్యులు, రంగనాథచార్యులు, అచ్యుతరామన్, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు ఇందెల బాల్‌రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, నల్ల చుక్కయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

గుమ్మడిదలలో ఆలయ పునర్నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జీయర్‌స్వామి

రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

భూభారతి సదస్సును పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఆర్డీవోలు

మధును సన్మానిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

కొండాపూర్, మే 9: భూసమస్యలు లేని మండలంగా కొండాపూర్‌ను తీర్చిదిద్దాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లపల్లి, గడిమల్కాపూర్ గ్రామాల్లో భూ భారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ ఏ విధంగా ఉంది, లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చిన తర్వాతే సమస్యలు పరిష్కరిస్తున్నారా లేదా అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పనులు ఉన్నా ప్రజలు, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. భూస మస్యల పరిష్కారానికే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. గ్రామాల్లోనే రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రైతులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రైతుల ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తీసుకువచ్చి, అధికార వికేంద్రీకరణ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భూభారతి ఆర్వోఆర్ చట్టం 2025ను అమల్లోకి తీసుకువచ్చి రైతులకు మేలు చేసిందన్నారు. అనంతరం గొల్లపల్లిలోని సొసైటీ గోదాను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో రైతులకు ధాన్యం డబ్బులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లి ప్రదీప్, మల్లేశం, ఆర్ఐలు మల్లం రాజు, రామ్‌చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీకాంత్‌రెడ్డి, యువత అధ్యక్షుడు అశోక్, మల్లారెడ్డి, మండల వ్యవసాయాధికారి గణేశ్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మధును అభినందించిన కలెక్టర్

మునిపల్లి, మే 9: మధును ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు...ప్రమాదవశాత్తు కండ్లు, చేతులు లేకున్నా చదువుపై ఉన్న ఆసక్తితో పదో తరగతిలో మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. మధు ఉన్నత చదువుల కోసం ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలంటూ కలెక్టర్ మధు కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం మధును శాలువాతో సన్మానించారు. అనంతరం కంప్యూటర్ అందజేశారు. కార్యక్రమంలో మధు తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

94వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల,మే 9: ప్యారానగర్ డంపింగ్ యార్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 94వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతున్న డంపింగ్ యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)ను వెంటనే రద్దు చేసి ఇక్కడి గ్రామాల ప్రజలను న్యాయం చేయాలని రైతు జేఏసీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వానికి, జిల్లా అధికారులను కోరుతున్నారు. 94 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వెంటనే స్పందించి ఇక్కడి గ్రామాల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఇం దులో రైతు జేఏసీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గుమ్మడిదల, నల్లవల్లిలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న రైతు జేఏసీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు

రోడ్డు సమస్యపై ఢిల్లీ వెళ్లిన పీహెచ్‌డీ విద్యార్థి

సిర్గాపూర్, మే 9: మండలంలోని వంగ్లాల్ గైరాన్‌తండాకు వెళ్లాలంటే ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేదు. మార్గమధ్యంలో వాగుపై వంతెన నిర్మాణం లేక వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై గ్రామానికి చెందిన వడ్డె రాహుల్ అనే పీహెచ్‌డీ విద్యార్థి ఏప్రిల్‌లో హైదరబాద్‌లోని నేషనల్ కమిషన్ షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎన్‌సీఎస్‌టీ) కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఎన్‌సీఎస్‌టీ కమిషనర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వాకాబు చేశారు. దీంతో కలెక్టర్ ఖైడ్ ఆర్డీవోకు ఆదేశించగా ఏప్రిల్ 28న ఆర్డీవో, తహసీల్దార్ బృందం కలిసి గైరాన్ తండాకు సందర్శించి రోడ్డు, వాగుపై వంతెన నిర్మాణం అత్యవసరమని కలెక్టర్‌కు నివేదించారు. ఈ విషయంలో కలెక్టర్‌కు, సమస్య విన్నవించిన విద్యార్థి రాహుల్‌కు ఎన్‌సీఎస్‌టీ జాతీయ కమిషన్ ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చింది. దీంతో ఈనెల 7న ఖైడ్ ఆర్డీవో అశోకచక్రవర్తి, రాహుల్ ఢిల్లీకి వెళ్లారు. కలెక్టర్‌ను రమ్మని పిలిస్తే ఆర్డీవో రావడంపై జాతీయ కమిషన్ తప్పు పట్టి ఆర్డీవోను మందలించింది. ఈ సమస్యను వీక్షించేందుకు స్వయంగా తానే వస్తానని నేషనల్ కమిషన్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ గౌరవ సభ్యుడు జటోతు హుస్సేన్ నాయక్ తనతో చెప్పారని విద్యార్థి రాహుల్ తెలిపారు. తమ గ్రామ రోడ్డు, వంతెన సమస్య ఢిల్లీ వరకు తీసుకెళ్లిన రాహుల్‌కు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

దిగ్వాల్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఎంఈవో జాకీర్‌హుస్సేన్

చాంద్‌ఖాన్‌పల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఎంఈవో, టీచర్లు



నల్లవాగులో పేరును నమోదు చేసుకుంటున్న టీచర్లు

నారాయణఖేడ్, మే 9: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతున్నదని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని నారాయణఖేడ్ ఎంఈవో విశ్వనాథ్ సూచించారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చాందఖాన్‌పల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించడంతోపాటు తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన చేయడంతోపాటు ఉచితంగా పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తామన్నారు. మధ్యాహ్న భోజనంతోపాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన